# తెగిపడిన పావురం రెక్క

## — జగన్నాథశర్మ

ఒక్కసారిగా మెలకువ వచ్చింది వనజాక్షికి.

ఆకలిగా వుంది!

దాహం వేస్తోంది!

శరీరంలోని రక్తాన్నంతా ఎవరో తోడేసినట్టుగా నీరసంగా వుందామెకు.

కాళ్ళూ, చేతులూ కూడదీసుకుని అతికష్టమ్మీద లేచి కూర్చోగలిగింది. కిటికీలోంచి బయటకు చూసి, తెల్లారిందనుకుంది.

నిజానికి ఆ వాతావరణం తెల్లారింది కాదు. మధ్యాహ్నం వేళ, ఆకాశం మబ్బు పట్టడంతో అలా అనిపిస్తోంది.

— అలా అని ఎలా తెలుసుకోగలిగిందంటే పక్కలో భర్త, అటు మూలగా నిద్రించే ఆడపడుచూ లేకపోవడంతో.

— ఒళ్ళు విరుచుకుంది వనజాక్షి. కళ్ళు తిరిగినట్టనిపించాయి. మెల్లగా నడిచి వెళ్ళి, మూడు గ్లాసుల నీళ్ళు తాగి వచ్చి '(బేవ్'మని తేన్చి మళ్ళీ కూర్చుంది.

మేడమీది గదిలోంచి, రేడియోలోని పాట కిందికి జారి వినవస్తోంది.

'దొరసాని దున్నుతున్నదీ, నా సామి రంగా!

దొరవారి అండ వున్నదీ'

— ఉపరతిని గొప్పగా చెప్పారు కవి గారనుకుంది. నీరసంగా నవ్వుకుంది.

రేడియో వినవస్తున్నదంటే గదిలో రామకృష్ణ వున్నాడన్నట్టే! సెలవు పెట్టాడా!? లేక బేంక్‌కు సెలవు దినమా?! అని తర్కించింది.

కడుపులోంచి ఏదో శబ్దం...

పేగులు ఉమ్మమట్టుకుపోతూ, కాగితాల్ని నలిపినపుడొచ్చే విధంగా శబ్దిస్తున్నాయి.

కుచ్చెళ్ళు ఎత్తిపట్టి బొడ్డు దగ్గరగా చూసుకుంది వనజాక్షి. పొట్టను పిడికిలి పట్టి వదిలింది. 'బుజ్జి ముండకి ఆకలి' అనుకుంది.

ఉదయాన్ననగా బొక్కిన మెతుకులు! అరగక ఇంకా వుంటాయా? ఏదయినా తినాలి! పట్టెడు మట్టయినా సరే!

చిన్నతనంలో మట్టిని తినేదట తాను! తల్లి చెప్పింది. కసిరినా, కొట్టినా వెన్న ముద్దలా మట్టిని చేతబట్టుకొని మింగేదట! 'తప్పు! కూడదు' అని పదేపదే చెబితే మానిందట! లేకుంటే ఎంత బాగుణ్ను!

దేశంలో మట్టికి కొరత లేదు!

'అందాన్ని చూశాడమ్మా!

అందలం ఎక్కాడమ్మా!

ఎంతవాడు, ఎంతయినా

నీలోనే ఇమిడి పోతాడమ్మా!'

రామకృష్ణ రేడియో, గొంతు మార్చి శ్రోతలు కోరిన సినీ గీతాలను పాడి వినిపిస్తోంది. ఏ మాత్రం ఆలోచించినా పాట పాటంతా బూతుగా వుంది. బూతుగా వున్నా, బురదలో బాతు నడకలా ఘంటసాల గొంతులో మెత్తమెత్తగా బాగుందది!

గది తలుపులు మూసి, మేడ మీదికి నడిచింది వనజాక్షి. నడుస్తూ, బొడ్డు కనిపించేలా కుచ్చెళ్ళ నొకసారి కిందికి లాగి, పైటను వక్షోజాల మధ్యగా పాయగా విరిపింది. పెదవుల్ని తడిజేసుకుని, పగిలిన చేతి మడమల్ని నాలికతో నాకింది.

"బేంక్‌కి సెలవా" అడిగింది వనజాక్షి.

"ఇయరెండవుతోంది గదా! సెలవులు మురిగిపోతున్నాయి! అందుకని సెలవు పెట్టాను" అన్నాడతను. నిలబడి, లుంగీని విప్పదీసి మళ్ళీ కట్టుకున్నాడు.

"ఏంటి నీరసంగా కనిపిస్తున్నారు" అడిగాడు.

"లేదే" బుకాయించిందామె.

"బిస్కట్లు తింటారా" అడిగాడు.

తింటానని మనసులోననుకుని, తిననన్నట్టు అడ్డంగా తలూపింది వనజాక్షి. గుండె లోతుల్లోకి చూసినట్టు నవ్వాడతను.

పోర్టబుల్ టి.వి. మీద వుంచిన బిస్కెట్ పాకెట్ అందుకుని, తెచ్చిచ్చాడు. వనజాక్షి మొహమాటపడలేదు. ఆబగా నాలుగయిదు బిస్కట్లను కరకరా నమిలింది. నీళ్ళందించాడతను. తాగి, ఊపిరి పీల్చుకుంది.

మీకెలా కుదిర్చారు మీ తల్లిదండ్రులు."

ఆమెవద్ద నుండి జవాబు లేదు.

"మీ తరగతి జనానికి పెళ్ళిచూపులు పెద్ద ఫార్స్! అమ్మాయిని అబ్బాయి, అబ్బాయిని అమ్మాయి నచ్చుకున్నారా? అన్న ప్రశ్నే వుండదు! ఆ వంకతో పెళ్ళాన్ని పోషించగలడా? లేదా? అన్నదే ఆలోచిస్తారు మీ పెద్దలు! అటువంటి వారు ఎలా నచ్చలో కాలేశారు" మళ్ళీ ప్రశ్నించాడు.

"మీలో ప్రేమ ప్రసక్తి వుండదు కదూ" అడిగాడు.

మాట్లాడలేదు వనజాక్షి. మూగదానికి మల్లే కూర్చునుంది.

"బాధపెట్టానా" అడిగాడు. లాలింపుగా ఆమె ముఖాన్ని చేతుల్లోనికి తీసు కుని, పెదవులతో పెదవులందుకున్నాడు. చప్పరించి వదిలాడు.

"బిస్కట్ వాసన" అన్నాడు. నవ్వలేదామె. నవ్వినట్టుగా నటించింది.

వొక్కా జేబులోంచి ఇరవై రూపాయల నోటు తీశాడు రామకృష్ణ. గాలిలో ఓసారి పెరపెరలాడించి, విలువుగా మడిచి, ఆమె చేతికి అందివ్వక, దానిని ఆమె గుండెల మధ్య నుంచాడు. ఆమె వెనక్కి కూలనుండి ముందుకు వాగాడతను.

వణికిపోతోంది వనజాక్షి. మూసిన గది తలుపుల వంక బెదురు బెదురుగా చూస్తోంది.

కూర్చునే, ఆమెను తొడల మీదికి లాక్కున్నాడు రామకృష్ణ. విదిలించుకుని లేచి నిల్చుందామె. పరు గెత్తి, తలుపు తెరిచి, పారిపోయింది. వెన్నంటి నవ్వు వినవచ్చిందామెకు.

** ** **

మంచమ్మీద వెల్లకిలా పడి, చేతుల్ని తలకిందుగా జేసుకుని నిద్రిస్తున్నాడు రామకృష్ణ.

గది తలుపులు తెరచి వున్నాయి

— అలికిడయితే కళ్ళు విప్పి చూశాడతను.

వనజాక్షి!

ఆకలిగొన్న లేగదూడలా అడుగులో అడుగేసుకుని వస్తోంది.

అమాంతం లేచి కూర్చున్నాడతను.

"రండి! రండి!" అన్నాడు.

వనజాక్షి సన్నగా నవ్వుతూ వచ్చి, మంచానికి ఆ చివరగా కూర్చుంది.

"ఉదయం నుంచి దర్శనం లేదేం" అడిగాడు.

"నిద్రపోయాను" చెప్పింది

'ఏమిటి సంగతి' అన్నట్టుగా కళ్ళెగరేశాడు. సమాధానంగా—

కొప్పు వైపు చూసాడతను.

గది తలుపులు మూసేసి. ఆమె దగ్గరగా వచ్చి కూర్చుని—

"చెప్పండి" అన్నాడు రామకృష్ణ. అతని భుజం, ఆమె భుజాన్ని రాపిడి జేస్తోంది.

"ఉదయం మీరాడు మీకేమి చెప్పలేదా" అడిగింది వనజాక్షి. నాకేమీ తెలియదంతో, అవసరం చెప్పాల్సింది.

"నెలాఖరుకి ఇస్తానని ఇరవై రూపాయలు పంపమన్నారు" చెప్పిందతను.

"దేనికి" ప్రశ్నించాడు.

"ఒళ్ళు నొప్పులు" చెప్పింది. నవ్వాడతను.

"ఏమీ అనుకోవద్దు! బాధ పడకుండా! నాకో విషయం అడగనా

కడుపు నిండా తిండి పెట్టలేదు. ఇటువంటి సంబంధాన్ని

వనజాక్షికి ఇప్పుడు ఇరవై నాలుగేళ్ళు. రెండేళ్ళ క్రితం ఆమెకు శంకరంతో పెళ్ళయింది.

ఆమె తండ్రి కోర్టు గుమాస్తా!

పెళ్ళికెదిగిన వనజాక్షి, పెళ్ళికోసం ఆరాటపడుతోన్న కొడుకుతో ఆ తండ్రికి ఇద్దరంటే ఇద్దరే సంతానం!

కొడుకు బి.ఎ. బి.ఇడి. చేసి టీచర్‌గా కొలువు కుదిరాడు. వనజాక్షి ఇంటర్ వరకు మాత్రమే చదువుకోగలిగింది. తర్వాత చదువు చెప్పించలేనని తండ్రి ఉంతో మానుకుందామె.

కొడుకు సంపాదిస్తే పిల్లకి పెళ్ళి చేయ లేని స్థితిలో వున్నాడా తండ్రి. పిల్లాడి మీద వచ్చే కట్నంతో పిల్లకి పెళ్ళి చేయాలను కున్నాడు కూడా. తర్వాత ... ఆలోచన

సరికాదనుకున్నాడేమో, కుండమార్పిడి సంబంధాలు కుదిరితే బాగున్ననిపించిం దాయనికి.

ఆ సంబంధాల కోసం వెతగ్గా వెతగ్గా శంకరం కుటుంబం తారసపడింది.

శంకరానికి ఇద్దరు చెల్లెళ్ళు, తల్లి వున్నారు. పెద్ద చెల్లెలు పెళ్ళికి సిద్ధమయి వుంది. చిన్నదింకా రజస్వల కాలేదు.

చెల్లెళ్ళకి, తల్లికీ దూరంగా హైదరాబాదులో చిన్నపాటి ఉద్యోగం చేస్తున్నాడు శంకరం. ఏదో ప్రయివేట్ కంపెనీలో టైపిస్ట్! జీతం ఏడు వందలు!

చెల్లెలికి ఇంతకంటే మంచి సంబంధం దొరకదని, వనజాక్షి తండ్రికి— తన ఉద్యోగం గురించి, జీతాన్ని గూర్చిన అబద్ధాలు చాలా చెప్పాడు శంకరం.

తను చేస్తూన్న కంపెనీ ప్రయివేట్ దయినా లిమిటెడ్‌ది అన్నాడు. వెయ్యి రూపాయలు జీతమన్నాడు. తొందర్లో కన్ఫర్మ్ అవుతుందని, జీతం మరి రెండు వందలు పెరగవచ్చునని అన్నాడు. సంతోషమనిపించింది వనజాక్షి తండ్రికి.

సంబంధాలు కుదిరాయి. పెళ్ళిళ్ళయ్యాయి.

శంకరంతో వనజాక్షి హైదరాబాద్‌కి తరలి వచ్చేసింది. తోడుగా చిన్న ఆడ పడుచును వెంటబెట్టుకొని వచ్చింది.

పెళ్ళయిన కొత్త! అత్తగారికి మాట ఇచ్చిందామె. చిన్న ఆడపడుచు చదువు, పెళ్ళి బాధ్యతలన్నీ తను చూసుకుంటానంది.

అత్తగారినీ రమ్మనమంది. అయితే ఆవిడ రానంది. ఉన్న వూరిలోనే వుంటానంది. వంటపని చేస్తుందావిడ. తన దినాలిలా గట్టెక్కి పోనీయమంది.

ఆటోలో కూర్చుని, తొలిసారిగా హైదరాబాదు అందాలు చూస్తుంటే వనజాక్షికి ఒళ్ళు తుళ్ళింది. ప్రక్కన కూర్చున్న భర్తని పరమాత్ముడనుకుంది.

హుస్సేన్ సాగర్ జలాల్లో తేలిపోతున్న సూర్యుణ్ణి, మొగలి పూవులా మెరిసి పోయే బిర్లా దేవాలయాన్నీ చూసి రాజధానీ నగరాన్ని అందాల నగరమనుకుంది. కట్టుకున్నవాణ్ణే కామధేనువనుకుంది.

ఆటో చింతలబస్తీ గల్లీలోనికి తిరిగే సరికి, వనజాక్షి గుండె 'గుభేల్'మంది మురుగునీరు వాసన ముక్కు పుటాలకి సోకేసరికి, సొమ్మసిల్లినట్టయింది. మురికి మురికిగా, దాగులు కట్టిన ముట్టుచీరలా వుందా ప్రదేశమంతా!

ఓ మేడ ముందు ఆటో ఆగింది.

“ఈ ఇల్లే! దిగు దిగు” అన్నాడు శంకరం. వనజాక్షి, కుడికాలు ముందుంచి దిగింది.

ముందు మూడు గుమ్మాలున్నాయి. ఏ గుమ్మం తొక్కాలో తెలిసి రాలేదు. ఆడపడుచు మెడ చుట్టూ చేతులుంచి నిల్చుంది.

ఆటో కిరాయి చెల్లించి, లగేజీతో వచ్చాడు శంకరం. అటుగా, మేడకి వెనకగా నడిచాడు, అనుసరించింది.


పెరటి గుమ్మంగల ఇల్లు!

తాళం తీసి, లోనికి రమ్మనమన్నాడు శంకరం.

ఇల్లు కాదది! గది!

అందులోనే అంతా!

చెమ్మ చెమ్మగా బంక బంకగా వుంది నేల.





పురుటి వాసన కొడుతోంది లోనే!

కడుపు పొంగి వుంది. ఒంటేలుకి ఎక్కడికి పోవాలని అడిగింది.

చూపించాడు శంకరం. కొండను దొలిచి కట్టినట్టుంది టాయ్‌లెట్! నాలుగు పోర్షన్లకి కలిపి అదొక్కటే! దాన్ని చూసే సరికి గొంతులో గోళ్ళు గుచ్చినట్టయి వాంతయింది వనజాక్షికి.

ఆ రాత్రి—

ఆడపడుచు పడుకున్నాక—

ఆ పిల్ల పడుకున్నదీ లేనిదీ నిర్ధారించుకునేందుకు పలు స్థాయిల్లో పిలిచి పిలిచి, పలకని వేళ—

గాఢ నిద్రలో వున్నదీ లేనిదీ గమనించేందుకు, చెల్లెలిని గిచ్చి, మెలకువలో లేదని గుర్తించాక—


శంకరం, వనజాక్షి దగ్గరయ్యారు.

అప్పుడు చెప్పాడు శంకరం—

"నా జీతం ఏడొందలు! ఇంటద్దె రెండు వందల యాభై! నా సిగరెట్ ఖర్చులు యాభై! మొత్తం మూడొందలు పోను, మిగిలేది నాలుగొందలు! అందులో పాతికో పరకో అమ్మకి పంపాలి. మిగిలిన దానితో ముగ్గురం గడపాలి! అలా గడపాలంటే నీ సహాయం కావాలి."

నవ్వింది వనజాక్షి.

"నాకు రేషన్ కార్డు లేదు" ఆ మాటల్ని, 'నాకు మగతనం లేదు' అన్నట్టు



గా చెప్పాడతను.

"నలుగుర్నీ, మంచి చేసుకుని సంసారాన్ని నువ్వే నెట్టుకు రాగలగాలి" అన్నాడు.


అతని మాటల్ని వింటుంటే, రైల్వే ప్లాట్ ఫారాంపై, బస్టాండుల్లోనూ ఇంగ్లీషులో అడుక్కునేవారు వనజాక్షికి ఎందుకో చప్పున గుర్తొచ్చారు.

శంకరం సన్నగా వుంటాడు. నొక్కు దవడలు, సూది ముక్కు, కళ్ళద్దాలూ అతని రూపు. ఒక్క లుంగీమీద వున్నప్పుడు అతని వెన్నెముక, పూసలు పూస లుగా స్పష్టంగా కనిపిస్తుంది. వాటిని తడిమి లెక్క పెట్టవచ్చు.

వనజాక్షి కాస్తంత లావుగా వుంటుంది. ముక్కు చిన్నది. కళ్ళు పెద్దవి.

ఆమెమీద అతను బల్లిలా వుంటాడు. ఆమె ముందతను రోగిష్టిలా వుంటాడు. ఆమె వెంటనతను ఆడ కలెక్టరు దగ్గర అష్ట దరిద్రాలూ వోడుతున్న బంట్రోతులా వుంటాడు.

నరదాపడి ఆమెను మీదికి లాక్కు-




న్నాడు శంకరం. జాలిపడి వద్దన్నది వనజాక్షి. అతను ఆవేశపడి, ఆయాస పడు తోంటే, చంటివాణ్ణి చేతుల్తో మీదికెత్తి ఆడిస్తున్నట్టుగా ఆడించాలనుకుందామె.

కొన్ని రోజులు గడిచాయి.

తర్వాతి రోజుల్లో, ఓ రోజు చెల్లెలి స్కూలు పుస్తకాలు కొనాల్సి వచ్చింది శంకరానికి. పుస్తకాలన్నీ కాకపోయినా కొన్నయినా కొనుగోలు చేయాలంటే వంద రూపాయిలు అవసరమయింది. ఆ వంద కోసం, అడగరాని వాడంటూ శంకరానికి ఎవరూ లేకపోయారు. సహోద్యోగుల దగ్గరా, ముఖపరిచయంగల ప్రతి మనిషి దగ్గరా నానా వంగిర్లూ వోడాడతను. అయినా ఫలితం లేకపోయింది.

పుస్తకాలు తీసుకురాకుంటే క్లాసుకి రావద్దని టీచర్లు చెప్పారట! అందువల్ల చెల్లెలు రెండ్రోజులయి స్కూలుకి వెళ్ళడం మానుకుంది. సాయంత్రం అన్నయ్య వచ్చేటప్పుడు పుస్తకాలు తెస్తాడని ఆ పిల్లాశ! ఉత్త చేతుల్తో శంకరాన్ని చూస్తే ఆ పిల్ల దుఃఖాన్ని ఉగ్గబట్టలేకపోయేది.

రెండు రాత్రులయి అన్నం ముట్ట లేదు. వదిన బతిమలాడినా విన్నది కాదు.

పుస్తకాలెలా కొనాలి? అప్పు ఎక్కడ పుడుతుంది? పుట్టినా, వంద రూపాయిల అప్పునూ ఒకేసారి తీర్చమనక, సులభ వాయిదాల్లో తీర్చమనే దాతుడెవడు?

ఆలోచించగా ఆలోచించగా శంకరానికి దాతుడు దొరికినట్టయ్యాడు. అతగాడు ఎవరో కాదు, మేడమీది రామకృష్ణుడే!

బ్రహ్మచారి రామకృష్ణ, శంకరమంటే పిచ్చజాలి కనబరుస్తాడు. పలకరిస్తాడు. పిలుస్తాడు. సిగరెట్లు ఆఫర్ చేస్తాడు. సినిమా లకు అతన్ని తోడ్కుకు వెళ్తాడు.

ఎందుకంటే—

శంకరం గొప్పవాడని కాదు, స్నేహ శీలి అని అంతకన్నా కాదు! మరి దేనికి?

శంకరానికి వనజాక్షి భార్యగా వుండడం వల్ల. వనజాక్షి అంటే రామకృష్ణకి ఇష్టంగా వుండడంవల్ల.

ఆ విషయం శంకరానికి తెలుసు! తెలి



సినా తెలియనట్టుగా ప్రవర్తించడంలో అతని చిన్న చిన్న అవసరాలు గట్టెక్కుతున్నాయి. జేబు ఖర్చులకు అయిదూ పదీ అప్పు చేస్తున్నాడతను. ఇచ్చిన డబ్బుల్ని రామకృష్ణ ఇంతవరకూ అడగలేదు! అడగడు!

అయితే ఇప్పుడు కావాల్సింది వంద రూపాయలు! అతగాడిస్తాడా? తనడిగితే ఇవ్వకపోవచ్చు! వనజాక్షి అడిగితే?! ఇస్తాడనిపించింది శంకరానికి. వనజాక్షిని రామకృష్ణ మీదికి ఉసిగొల్పాడు.

ఆ సాయంత్రం—

సన్నగా వర్షం కురుస్తోంది. గది లోపల వెచ్చగా కూర్చొనున్నాడు రామ కృష్ణ. 'డెబొనెయిర్' పుస్తకంలోని నగ్న చిత్రాలను చూస్తున్నాడు. చిత్రాల సంపు లపై చేతులుంచి, వేడిగా రాస్తున్నాడు.

ఆ వేళప్పుడు అతని గదిలోనికి ప్రప్రథమంగా అడుగిడింది వనజాక్షి. చీకటి చీకటి వేళ నిరుతపులి కంట బడింది. అడుగుల సవ్వడికి ఇటు తిరిగి చూశాడతను.

"రండి రండి" అన్నాడు.

"చదువుకుంటున్నారా" అడిగిందామె నవ్వుతూ.

"ఏదో" అన్నాడతను. పుస్తకాన్ని తెరచి వుంచాడు.

"ఇలా వచ్చారేమిటి" అడిగాడు.

"ఓ వంద రూపాయలు కావాలి! ఫస్ట్ కల్లా ఇస్తాం" అన్నది.

"తప్పకుండా! కూర్చోండి" అన్నాడు.

వంద రూపాయిల నోటును, పర్సు లోంచి తీసి ఆమె చేతికందించాడు. అందు కున్నదే తడువు, వెళ్ళొస్తానంది వనజాక్షి. వెనుతిరిగింది. అడుగు వేసిందో లేదో ఆమె మెడ వెనుక భాగంపై పెదవులద్దిన సవ్వడయింది. గ్రీవ ఇటు తిరిగింది.

"సారీ" అన్నాడతను. చెంపపెట్టు పెడదామనుకుంది. చేతిలో వందనోటు అడ్డొచ్చింది.

నిష్క్రమించింగా మేడ దిగిందామె.

రాత్రి—

రామకృష్ణ చేసిన పనిని శంకరానికి చెప్పింది వనజాక్షి.

"ఛ! జంటిల్మెనతను! నమ్మబుద్ధి కావట్లేదు" అన్నాడు.

"నేను అబద్ధాలాడతానా" ప్రశ్నించింది.

"నువ్వు అబద్ధాలాడతావని కాదు" అంటూ సంభాషణను మరో దారికి మళ్ళించాడు. ఆమె తండ్రిని గురించి, అన్నదమ్ముని గురించి, వారి మధ్యగల భేదాభిప్రాయాలను గురించి అడిగాడు.

చెప్పి, తప్పు చేశాననుకుంది వనజాక్షి. విషయాన్ని మార్చి, భర్త మాట్లాడుతున్న పద్ధతే ఎందుకో మంచిదనిపించింది కూడా.

అది మొదలు—

శంకరానికి చిల్లర నిధి దొరికినట్టయి, నిధిని దోచేందుకు వనజాక్షి దోసిలయి నట్టయి అవసరాలకి అటు రామకృష్ణని, ఇటు భార్యనీ పావుల్లా ఉపయోగించుకో సాగాడు.

దరిద్రానికి సిగ్గు వుండదు! తెగింపు వుంటుంది.

ముఖ్యంగా అట్టడుగు మధ్యతరగతి దరిద్రులకు ఆ తెగింపు కూడా అంతంత మాత్రమే వుండగలిగి, కర్రనీ విరుచుకో లేక, పామునూ చంపలేక సందిగ్ధ స్థితిలో నుండి, పాము కాటుకీ, కర్ర దెబ్బకీ రెంటికీ బలవుతారు. వారిలో శంకరం ఒకడు! అంతే!

** ** **

సాయంత్రమయింది.

ఆడపడుచు హోం వర్కు చేసుకుంటోంది. ఉబుసుపోకకి వనజాక్షి వార పత్రిక చదువుతోంది.

శంకరం వచ్చాడు. వచ్చినవాడు వచ్చి నట్టే ద్వారానికి అంటుకుపోయాడు. అతని వాలకం చూస్తుంటే జరగరానిది జరిగి నట్టనిపిస్తోంది.

"ఏమయిందండీ" అడిగింది వనజాక్షి.

జేబులోని టెలిగ్రాం తీసిచ్చాడతను.

మదర్ ఎక్స్‌పయిర్డ్! స్టార్ట్ ఇమిడియట్లీ!

— ప్రభాకర్

ప్రభాకర్ ఎవరన్నదీ అంతుబట్టక పోయినా అత్తగారు చనిపోయిందన్నది మాత్రం అర్థమయిందామెకు.



ఎదురు తెన్నులు చిత్రం: చివుకుల భరద్వాజశాస్త్రి

ఆ కోవనే వనజాక్షి—

రామకృష్ణ ఇచ్చిన పది రూపాయలకి, జడను తాకనిచ్చిందోసారి. మరోసారి ఇరవై రూపాయలకి జబ్బను నిమరనిచ్చింది. ముప్పయి రూపాయల కింకోసారి పెదవు లందించింది. యాభై రూపాయలకి మరోసారి గుండెలమీద చేయి వేయ నిచ్చింది.

తర్వాతర్వాత అయిదుకీ, పదికీ రామ కృష్ణకి పైపై పనులన్నిటికీ అంగీకరించి, 'అసలు పనికి' ఆమడ దూరంగా వుంటూ వచ్చింది... వస్తోంది!!

శంకరానికి అన్నీ తెలుసు!

వనజాక్షి బాధా తెలుసు! రామకృష్ణ ఆశిస్తోన్న ప్రతిఫలమూ తెలుసు! అన్నీ తెలిసి కూడా అతను మనగలుగుతున్నాడంటే విచిత్రమేమీ లేదు.

అనేక రకాలుగా అనేకులు బతుకు

"ఎప్పుడొచ్చిందిది" అడిగింది.

"మధ్యాహ్నం నాలుగ్గంటలకి" చెప్పాడు శంకరం.

"బయల్దేరుదాం! పదండయితే" అన్నది వనజాక్షి.

"ఎక్కడికి" అడిగింది ఆడపడుచు.

ఏం చెప్పాలో తెలియక "మీ ఊరికి" అందంతే!

"నేను రాను! నాకు పరీక్షలు" అంది ఆడపడుచు. వదినకి దగ్గరగా వచ్చిందా పిల్ల. ముందుకు జరిగి, దాని భుజమ్మీద జాలిగా చేతులుంచాడు శంకరరావు.

"ఏమిటంత ఆలోచిస్తున్నారు" వనజాక్షి ప్రశ్నించింది.

"డబ్బు" అన్నాడు శంకరం. గదంతటా పిడుగుపాటులా ప్రతిధ్వనించిందా మాట!

"ఎక్కడా ప్రయత్నించ లేదా"

"టెలిగ్రాంను చూపి, చాలా చోట్ల ప్రయత్నించాను!" అన్నాడు. ఫలితం శూన్యమని పెదవి విరిచాడు.

అనాథ మూగమ్మాయి, తన దీన స్థితిని తెలియజేసే కరపత్రానొకదాన్ని అందించి, కనికరం చూపమనే దృశ్యం వనజాక్షి కళ్ళముందు కదలాడింది.

ఆ అమ్మాయిలా శంకరం కానవచ్చాడు.

"ఆఫీసులో అడిగాను. ప్రొబేషన్ వాళ్ళకి లోనివ్వరట! ఈ విషయంలో స్ట్రిక్టు అన్నారు" చెప్పాడు శంకరం.

"ఏం చేద్దామయితే" అడిగింది.

సమాధానం చెప్పేందుకు ఒకసారతను పెదవుల్ని తడిచేసుకున్నాడు. క్షణంలో సగం సేపు వెనుకాముందు ఆలోచించాడు. తర్వాతన్నాడు.

"రామకృష్ణను అడగరాదూ"

వనజాక్షి అతని కళ్ళల్లోనికి చూడ బోయింది. అతను కళ్ళు దించుకున్నాడు.

"అదొక్కటే మార్గం" అతను ముఖం ఎత్తలేదు.

"అయిదొందలు అడుగు"

"చాలా పెద్ద మొత్తం" అంది వనజాక్షి.

'పెద్దమొత్తం' అన్న పదంలో చెట్లు కూలుతోన్న శబ్దాల్ని, బద్దలవుతోన్న గుండె చప్పుళ్ళనీ వినిపించజాపింది.

"ఉదయం రైలుకి బయల్దేరి వెళ్ళాలి! నీ ప్రయత్నం నువ్వు చెయ్యి! నా ప్రయత్నం నేను చేస్తాను" అని చెప్పి, వీథిలోనికి మళ్ళీ వెళ్ళిపోయాడు శంకరం.

ఆలోచిస్తూ నిలుచుంది వనజాక్షి.

అయిదు నిముషాలు గడిచాయి. పది నిముషాలు గడిచాయి. పావు గంట గడిచింది. ఎంత ఆలోచించినా చివరికి 'అంతే'నని పిస్తోంది.

తప్పదు! రామకృష్ణను అడగాల్సిందే! అడిగిందే తడవుగా అయిదొందలూ రామ కృష్ణ ఇస్తాడు. ఇచ్చిన దానికి ప్రతిఫలమూ అడగకా తప్పదు!

"అయిదొందల రూపాయిలిస్తున్నానంటే కానీ పరకా కాదు! ఎంత పెద్ద మొత్తమో నువ్వే ఆలోచించు? ఈ డబ్బును నువ్వుగాని, మీ ఆయన గాని తీర్చ లేరన్న సంగతి నీకూ తెలుసు! మీ ఆయనకీ తెలుసు! నాకూ తెలుసు! తెలిసి తెలిసి అమాయకంగా ఇంత డబ్బునూ ముట్టజెప్పడం అవివేకం కాదా! చెప్పు!

నేనేమీ దాన కర్ణున్ని కాను! మామూలు మనిషిని! వ్యాపార వేత్తను కానుగాని, వస్తు మార్పిడి పద్ధతంటే నాకు చాలా ఇష్టం!


నువ్వడిగిన అయిదొందలూ నువ్వు తీసు కెళ్ళు! నా కోసం అయిదు నిమిషాలు నా ఊపిరిలో నీ ఊపిరినీ కలుపు! నా గుండెలో నీ

గుండెను దాచుకో!
నాలోని అణువణువూ
నీలోని అణువణువునీ స్పృశించనీ!
ఇది తప్పు కాదు! మనిషిని మనిషి పెనవేసుకోవడమన్నది గొప్ప ఆధ్యాత్మిక చింతన! ఆలోచించు!

అయిదొందలు కాదు, అయిదు రూపాయిలిస్తే ఏ ఆడదయినా దొరుకుతుంది. అయితే నేను, అయిదు రూపాయిల అలగా ఆడేవాళ్ళను ఆశించను! నాకు 'ఫేమిలీ లేడీస్' అంటేనే ఇష్టం! పక్క మీదికి వస్తావా? పారిపోతావా' అంటాడు.

ఎక్కడికి పారిపోగలుగుతుంది తను? ఏ దరిద్ర రహదారుల్లోనికి? ఇంకే సమస్యల ఉరవడిలోనికి? ఎక్కడికి పోయినా చావు లేదు. రాదు. చస్తున్నామన్న చిత్ర హింస తప్ప! ప్రాప్తకాలజ్ఞని మనస్తత్వం అలవర్చుకోగలగాలే తప్ప, ఈ స్థితికి పరిష్కారమార్గం లేదుగాక లేదు!

—అనుకుంది.



ఆడపడుచును హోం వర్క్ చేసుకొమ్మని చెప్పి మేడ మీదికి నడిచింది వనజాక్షి.

గదిలో, రామకృష్ణ 'రమ్'ను సిప్ చేస్తూ కూర్చొనున్నాడు. క్వార్టర్ బాటిల్, వేరుశెనగ పప్పూ అతని ముందు పర్చిన విస్తరిలా పరుచుకునున్నాయి.

"ఏమిటి మళ్లీ వచ్చేశారు? నాపై దయ కలిగిందా" వనజాక్షిని చూసి, ప్రశ్నించాడతను. ఆ మాటల్లో అంతర్లీనంగా 'మళ్ళీ ఎంతవసరమొచ్చింది' అన్న ప్రశ్న ధ్వనిస్తోంది.

అతని ప్రక్కగా వచ్చి కూర్చుంది వనజాక్షి. మాటల్ని మెత్త మెత్తగా పలికింది.

"అత్తగారు చనిపోయారు! మా ఊరు వెళ్ళాలి! అయిదొందలు కావాలి" ఇవ్వడంలో నాకభ్యంతరం లేదు! పుచ్చుకునేందుకు మీరు సిద్ధమయి వచ్చారా" అనడిగాడు రామకృష్ణ.

సిద్ధమయి వచ్చానన్నట్టుగా తలూపిందామె.

వెళ్ళి, గది తలుపులు మూసేశాడతను.

అయిదు నిముషాలు తర్వాతే అయిదు వందల రూపాయల్నిస్తూ-

"మీరు ఊరు నుండి వచ్చిన తర్వాతే మనిద్దరం కలసి నాగార్జునసాగర్ పారిపోదాం! సరదాగా కొన్ని రోజులు గడిపి వద్దాం! శంకరానికి చెప్పండి! ఆయనేమీ అనుకోడు" అన్నాడు.

వనజాక్షి దుఃఖాన్ని ఉగ్గబడుతోంది. ఆమె కళ్ళు తడి దేరాయి.

"నాతో లేచి రావడానికి అభ్యంతరమా" మళ్ళీ అడిగాడు.

సమాధాన మీయులేదామె. బుగ్గనయిన గాటు, మంట పడుతూంటే, కుడిచేయి చూపుడు వేలుతో అక్కడ నిమురుకొంటూ నిల్చునుంది.

"రాణీగారికి అక్కడన్నీ అమరుస్తాను! కడుపు నిండా తిండి! కంటి నిండా నిద్ర! ఏమంటావు?"

జవాబీయకేకుచ్చెళ్ళను సరిజేసుకుంటూ, గాటయిన పొత్తి కడుపు మీది చిప్పిల్లుతూన్న రక్తాన్ని చూస్తూందామె.

ఏమనుకున్నాడేమో "సరే! ముందు మీరు ఊరికి వెళ్ళి రండి" అన్నాడు రామకృష్ణ. ఆమెను పంపివేసే ధోరణిలో గది తలుపులు తెరిచాడు.

రాత్రి పది గంటల వేళకి, శంకరం తిరిగి తిరిగి ఇంటికి చేరాడు. అప్పటికి చెల్లెలు పడుకొనుంది. వనజాక్షి మెలుకువగానే ఉండి, రోదిస్తూ కూర్చునుంది.

వస్తూనే "సంపాదించావా" అడిగాడామెను

జాకెట్లోంచి అయిదొందలూ తీసి అందించిందతనికి.

"థాంక్సేలాట్" అన్నాడు శంకరం, ఆమె ముఖం లోనికి చూడక, క్రిందికి చూస్తూ నిముషం అచేతనంగా నిల్చుని, తర్వాత ఉదయం ప్రయాణానికి సూట్ కేసును సర్దేందుకు కదిలాడు. అతన్ని తీక్షణంగా పరిశీలిస్తూంది వనజాక్షి.

సూట్ కేసును దులిపి, చెల్లెలు బట్టలు సర్ది, తనవి, ఓ జత ఫాంటూ, బుష్షర్టూ పెట్టి, వనజాక్షి బట్టలను గూర్చి ఆమె వైపు తిరిగాడు.

నీవి రెండు చీరెలు, రెండు జాకెట్లూ సరిపోతాయా" అన్నాడు.

"ఎందుకు" ప్రశ్నించింది వనజాక్షి.

"ఊరికి రావా" అడిగాడతను.

"లేదు! నేను రామకృష్ణతో నాగార్జున సాగర్ వెడుతున్నాను" అన్నది.

రెండు చేతుల్తోనూ ముఖాన్ని రుద్దుకున్నాడు శంకరం.

"రామకృష్ణతో లేచిపోతున్నాను" అన్నది.

శంకరం ఏ మాత్రం ప్రతిస్పందించలేదు.

"కడుపు నిండా తిండి పెడతానన్నాడు. కంటి నిండా నిద్రనిస్తానన్నాడు? నీకు మల్లే వేరొకడికి నన్ను తార్చనన్నాడు" అన్నది వనజాక్షి. చివరి వాక్యాన్ని వొత్తి పలికింది.

శంకరానికి కోపం వస్తుందని, పౌరుషం పొడుచుకొస్తుందని, రోషంతో రెచ్చి, తనని రెం చెంపా, ఆ చెంపా వాయిస్తాడని ఊహించిందామె.

"ఉన్నది ఒక్కటే సూట్ కేసు! మరి మా బట్టల్ని ఎందులో పెట్టుకోవాలి" అన్నాడు శంకరం.

"చేసంచీ ఎక్కడుందీ" అని లేచి నిల్చున్నాడు.

అతని ప్రవర్తన అర్థం కాలేదు వనజాక్షికి. చీము, నెత్తురూ ఉన్న మనిషిలా కన్పించలేదతను. సిగ్గు, శరమూ అతనిలో ఉన్నాయా? అన్న అనుమానాన్ని కలుగజేసింది. కాండ్రించి ఉమ్మేసినా, తుడుచుకుపోయే వ్యక్తిలా కన్పించాడు.

ఆవేశాన్ని అణచుకోలేకపోయింది వనజాక్షి. అసహనంగా లేచి నిల్చుని, ఒక్క ఉదుటన శంకరం దగ్గరకి చేరి, అతని కాలర్ని పట్టుకుని, అతని ముఖంపై ముఖాన్నుంచి-

"నువ్వు మనిషి పుట్టుక పుట్ట లేదూ" అనడిగింది.

"మనిషిగా పుట్టాను కనుకనే, అందునా మధ్య తరగతి మనిషిగా పుట్టాను కనుకనే ఎన్ని దెబ్బలనయినా ఓర్చుకునే మనస్తత్వాన్ని కలిగి వున్నాను. నువ్వు చెప్పుచ్చుకు కొట్టినా నేనుబాధపడను! ఎందుకో తెలుసా? నేను వెధవని! చేతగాని వెధవని! నువ్వన్నట్టు పింప్ గాడ్ని! ఇలా నన్ను తయారుచేసింది ఎవరో తెలుసా? నువ్వు, నాలాంటి మా అమ్మా, నాలాంటి మా నాన్న, మీ నాన్న... ఇటువంటి ఎందరెందరో కలిసి నన్ను తయారు చేశారు. పేద వంటి ఈ వర్గంలోనికి జారవిడిచారు. ఇందులో పురుగులా బతకడం తప్ప, ఏ మంత్ర తంత్ర శక్తులనో సాధించి, పెనుపామును కాలేను. ఎవరినీ కాటేయలేను! నాలో నేను ముడుచుకుపోయి, నన్ను నేనే అసహ్యించుకుంటూ, హింసించుకుంటూ జీవించడం వినా వేరు మార్గం లేదు! నన్ను క్షమించు!" అని కన్ఫెషన్‌గా ఏమీ చెప్పలేదు శంకరం.

"నువ్వు మనిషి పుట్టుక పుట్టలేదూ" అనడిగిన వనజాక్షి ప్రశ్నకు అతని వద్ద ఎటువంటి సమాధానమూ లేదు, పైగా-

"దయచేసి, ఈ రాత్రివేళే నువ్వు, రామకృష్ణతో లేచిపో! పగలయితే పది మందీ పది రకాలుగా అంటారు" అన్నాడు.

ఆ క్షణం, శంకరంలోని భయాన్ని చూసింది వనజాక్షి. చీకటిలో 'బూచి' ఉన్నదని బెదిరిస్తే, బెదిరిపోయే చిన్న పిల్లాడిని అతనిలో చూసి, ధైర్యం చెప్పాలన్నట్టుగా, చెబుతున్నట్టుగా అక్కసునంతా ఆవలికి నెట్టేసి, అతన్ని వాటేసుకుందామె. పిచ్చిగా, అతన్ని కరుచుకుపోయింది.

"నేనూ లేకుంటే నువ్వెలా బతుకుతావయ్యా"

పీడ కలలో చెదిరిన పిల్లాడిని, పక్కలోనికి లాక్కున్నట్టుగా అతన్ని పెనవేసుకుపోయింది.

తర్వాత—

తన చీరెలు, జాకెట్లూ శంకరానికి అందిస్తూ-

"టిక్కెట్ల డబ్బులు పైన ఓ పది రూపాయిలు మాత్రమే జేబులో ఉంచండి! మిగిలినవి టిచ్చేయండి! సూట్ కేసులో దాచేద్దాం" అంది.